2.	**1.Mr. Karunam Kanaka Reddy, (Applicant)** S/o Karunam Venkata Reddy, H.No . 1-16 Damaracharla Village, Damaracharla Mdl Nalgonda Dist Telangana-508355, 9949849633 **2. Mrs. Karnam Aruna, (Co-Applicant)** W/o Karunam Kanaka Reddy, H.No. 1-16 Damaracharla Village, Damaracharla Mdl Nalgonda Dist Telangana-508355, 9949849633 **3.Mr. Kunduru Rajashekar Reddy, (Guarantor)** S/o Kunduru Govinda Reddy, H.No.1-188/1 Damarcherla Vill, Damarcherla Mdl, Nalgonda Dist, Telangana-508355.	Loan Account No 50200064539158 50200064530615 & Loan Amount:- Rs. 15,00,000/- Rs. 20,00,000/-- Total Amount Rs. 35,00,000/-	Date of NPA:- 01-04-2026 Demand Notice Date: 12-08-2026	Rs. 16,52,694.78 Rs. 6,18,775.86 Total Amount Rs. 22,71,470.64 as on 12-08-2026
	SCHEDULE OF THE PROPERTY: This Property is situated with in the Jurisdiction of Sub-Registrar: MIRYALAGUDA, District: NALGONDA. Name of the Borrower: MR. KARUNAM @ KARNAM KANAKA REDDY, S/O VENKATA REDDY, Location of the Premises: District: NALGONDA, Sub-District: MIRYALAGUDA, Village & Mandal: Damaracharla, District: NALGONDA. Description of the Property: Shop No.: 8-116/5, Extent (Ac. Gts.): 71 Sq. Yards, Sy. No.: 1138 of Damaracharla Revenue Village Situated at: Block No. 8, Narketpally to Addanki Highway Road, Damaracharla Village and Mandal, Nalgonda District. Boundaries: North Vacant Place of Ramulu Goud, East: Shop of Yadavalli Srinivas Reddy, Door No. 8-116/6 South Narketpally - Addanki Highway Road, West: Present Shop of Kunireddy Kotamma Door No. 8-116/4, Shop of Parepalli Chandra Shekar Door No. 8-116/3.			
3.	**1.Mr. Polakampalli Devender Rao, (Applicant)** S/o Polakampalli Narayana Rao, 11-34/1/A/1, Vinayaka Nagar, West Zone Road, Surypaet, Telangana-508213. **2. Mrs. Polakampalli Manjula, (Co-Applicant)** W/o Polakampalli Devender Rao, 11-34/1/A/1, Vinayaka Nagar, West Zone Road, Surypaet, Telangana-508213. **3.Mr. Shankar Varipelly, (Guarantor)** S/o Laxmaiah Varipelly, 11-60, Vinayaka Nagar, Kudakuda, Suryapet, Telangana-508213.	Loan Account No 50200070575633 86633860 & Loan Amount:- Rs. 7,50,000/- Rs. 17,50,000/- Total Amount Rs. 25,00,000/-	Date of NPA:- 01-10-2025 Demand Notice Date: 12-08-2026	Rs. 9,28,465.17 Rs. 14,12,958.86 Total Amount Rs. 23,41,424.03 as on 12-08-2026
	SCHEDULE OF THE PROPERTY -1: This Property is situated with in the Jurisdiction of Sub-Registrar: Suryapet, District: Suryapet. Name of the Customer: Sri. POLAKAMPALLI DEVENDER RAO, S/O POLAKAMPALLI NARAYANA RAO Location of the Premises: District: Suryapet, Sub-District: Suryapet, Village: Chivemla, Mandal: Chivemla, Grama Panchayath: Chivemla. Open Plot No. 106 (North Part) to an extent of 183.33 Sq. Yards in Sy. No. 177/B, 178 A, 178 B, 179/C, 179/B and 179/E of Chivemla Revenue Village situated at Pragathi Township, Chivemla Village and Mandal, Suryapet District and bounded by: Boundaries: East: Plot No. 103, West: 33 Feet Road, North: Plot No. 105 South: Plot No. 106 (South Part) SCHEDULE OF THE PROPERTY-II: This Property is situated with in the Jurisdiction of Sub-Registrar: Suryapet, District: Suryapet. Name of the Customer: Sri. POLAKAMPALLI DEVENDER RAO, S/O POLAKAMPALLI NARAYANA RAO Location of the Premises: District: Suryapet, Sub-District: Suryapet, Village: Nereducherla, Mandal: Nereducherla, Grama Panchayath: Nereducherla. Open Plot No. 20/1 to an extent of 175.50 Sq. Yards and Plot No. 36/1 to an extent of 159 Sq. Yards total 334.50 Sq. Yards in Sy. No. 235/A, 235/A2, 235/A3, 235/B, 235/D of Nereducherla Revenue Village situated at Block No. 10, Nereducherla Municipality, Suryapet District and bounded by: Boundaries (Plot No. 20/1): East: Place of Plot No. 35, West: 24 Feet Municipality Road, North: Place of Plot No. 21, South: Place of Plot No. 20 A, Boundaries (Plot No. 36/1): East: 24 Feet Municipality Road, West: Place of Plot No. 20/1. North Place of Plot No. 35, South: Place of Plot No. 36/1,			
4.	**1. Pothuraju Parvathalu (Applicant)** S/o: Jangaiah P, H.No: 20-458/1/A/4, Hangman Nagar Devarakonda, Nalgonda-508248 9866971309 **2. Pothuraju Lakxmi (Co - Applicant)** W/o: Pothuraju Parvathalu, H No 20-458/1/A/4, Hanuman Nagar Devarkonda, Nalgonda-508248, 8499014927 **3. KORRA RAVINDER (Guarantor)** S/o:mothilal K, H.No: 4-21, Achaiah Kunta Tanda, Mudigonda, Devarakonda, Nalgonda-508248, 9963362707	Loan Account No 50200083489080 & Loan Amount:- Rs. 15,00,000/- Total Amount Rs. 15,00,000/-	Date of NPA:- 13-08-2025 Demand Notice Date: 12-08-2026	Rs. 17,07,647.29 Total Amount Rs. 17,07,647.29 as on 12-08-2026
	SCHEDULE OF THE PROPERTY: Mrs. Pothuraju Laxmi, W/o Parvathalu All that the piece and parcel of House bearing No. 20-458/1/A/4, Constructed on House Plot No. 96 Part, in Block No. 20, in Sy. No. 720 Part, Total admeasuring 240.0 Sq. Yards 200.68 Sq. Mtrs, having Plinth Area (1436-67) Sq. Feet R.C.C. Building Age (1) Year, Situated at Devarakonda Village, Devarakonda Mandal, Nalgonda District. Under Devarakonda Municipality, within the jurisdiction of the Sub-Registrar Devarakonda, Dist-Registrar Nalgonda and bounded as follows. House No.: 20-458/1/A/4, Sy. No.: 720, Situated at: Hanuman Nagar, Devarakonda Village, Devarakonda Mandal, Nalgonda District. Boundaries : East: 24-0 Feet Wide Internal Road, North Plot No. 95 , West : Place of Others, South: Plot No. 97			

The above borrower, guarantor(s) & mortgagor(s) are hereby called upon to make payment of outstanding amount within 60 days from the date of publication of this notice, failing which further step will be taken after expiry of 60 days, u/s 13(4) of the SARFAESI Act, 2002. The borrower(s), guarantor(s) & mortgagor(s) attention is invited towards provision of sub-section 8 of sec.13 of the said Act, in respect of time available to redeem the securitie.

Date : 11-11-2026
Place : Telangana

Sd/- Authorised Officer, HDFC BANK LTD.

సోనియా గాంధీ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి

మహేశ్ కుమార్ గౌడ్




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఆత్మకథను ప్రతి ఒక్కరు చదవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కోరారు. సోనియా గాంధీ రచించిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం మంగళవారం మార్కెట్లోకి విడుదల అయిందని ఆయన తెలిపారు సోనియా గాంధీ పుస్తకంలో ఎన్నో బాధాకరమైన వాస్తవాలున్నాయని చెప్పారు. పుస్తకంలో తన జీవితంలోని అనుభవాలను సోనియా ఆ పుస్తకంలో వెల్లడించారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.విదేశాల్లో పుట్టినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించిన ఆదర్శ మహిళ సోనియా అని కొనియాడారు. దేశ రాజకీయాలను ఆకళింపు చేసుకుని పార్టీని నడిపిస్తున్న నాయకురాలనీ, 2004లో ప్రధాని పదవిని త్యజించిన ఘనత సోనియా గాంధీదేనని తెలిపారు. మన్మోహన్ సింగ్‌ను ప్రధానిగా ఎంపిక చేసిన ఘనత సోనియా గాంధీదనీ, త్యాగధనుల కుటుంబానికి కోడలిగా సోనియా గాంధీ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీల మరణాలతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని తెలిపారు. తన జీవితంలోని విషాదాలను పుస్తకంలో సోనియా వివరించారని చెప్పారు. సోనియా పుస్తకంపై రాజకీయ విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

తెలంగాణ భవన్‌లో మౌలానా ఆజాద్ జయంతి వేడుకలు




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఇంతియాజ్ అహ్మద్, బీఆర్ఎస్ నేతలు ఆజం అలీ, అర్షద్ అలీఖాన్, నియాజీ తదితరులు మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని చెప్పారు. కేసీఆర్ పాలనలో మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం లభించిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక అన్ని విధాలుగా నష్టపోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూడేండ్ల పాలనలో మైనార్టీ డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

గోదావరి కాలుష్యంపై ఎన్జీటీలో కేసు

విచారణకు స్వీకరించిన ట్రిబ్యునల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గోదావరి నది కాలుష్యంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో కేసు దాఖలైంది. అదిలాబాద్ జిల్లాకు చెందిన సంపత్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్జీటీ స్వీకరించింది. 'గోదావరిలో రోజుకు 199 మిలియన్ లీటర్లకు పైగా మురుగునీరు సరైన శుద్ధి లేకుండానే చేరుతోంది. రామగుండంలో 18 ఎంఎల్డీ, మంచిర్యాలలో 6.5 ఎంఎల్డీ, భద్రాచలంలో 2 ఎంఎల్డీ సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కేంద్రాలు ఎస్టీపీలు పని చేయడం లేదు' అని పిటిషన్‌లో పేర్కొన్నారు. బాసర, ధర్మపురి, నిర్మల్, లక్సెట్టిపేట, మంథని, సారపాక తదితర ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి, పారుదల వ్యవస్థల లోపాలను కూడా ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ నీటి నాణ్యతపై కూడా శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాల నీ, తాగునీటి అవసరాలపై ఎలాంటి ప్రభావం ఉందో సంబంధిత అధికారులు పరిశీలించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. రాళ్లవాగు, తొల్లవాగు వంటి వాగుల ద్వారా మురుగునీరు గోదావరిలో కలుస్తున్న అంశాన్ని ప్రస్తావించారు. గతంలో ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టులో పిల్ నెంబర్ 69 /2025 దాఖలయింది. ఆ క్రమంలో జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించేందుకు అవకాశం లభించడంతో ఎన్జీటీలో ప్రస్తుతం పిటిషన్ దాఖలు చేసినట్టు సంపత్ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ రివర్ కన్జర్వేషన్ డైరెక్టరేట్ గోదావరిపై రూపొందించిన నివేదికలోని అంశాలను ఆధారంగా నది కాలుష్య పరిస్థితిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన కోరారు. "గోదావరి సాధారణ నది కాదు. ఉత్తర తెలంగాణ ప్రజల జీవనాడి. మన సంస్కృతికి ప్రతీక, లక్షలాది ప్రజల జీవనాధారం. నదిలోకి శుద్ధి చేయని మురుగునీరు చేరకుండా అడ్డుకోవడం ప్రభుత్వాల బాధ్యత. గోదావరి పరిరక్షణ కోసం శాస్త్రీయ విచారణ, అధికారుల జవాబుదారీతనం, కాలపరిమితితో కూడిన చర్యలు అవసరం. నది కాలుష్య రహితంగా ఉండే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన తెలిపారు.

SAMSRITA LABS LIMITED

CIN: L75000TG1996PLC099198
Regd Off: 6-3-354/13/B2, Flat.No.B2, Suryateja Apartments, Hindi Nagar, Punjagutta, Hyderabad, Telangana, 500082
Web: www.drhlsl.com, email id: pcproductsindia@gmail.com

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు, సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం దానిపై పరిమిత సమీక్ష రిపోర్టుతో పాటుగా 11.11.2026న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు, ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.msei.in, కంపెనీ యొక్క వెబ్‌పేజీ (https://drhlsl.com/investor/financials/#1513257529229-ea1dca0b-7844) నందు అందుబాటులో వున్నాయి మరియు దిగువ ఇచ్చిన క్విక్ రెస్పాన్స్ కోడ్ స్కానింగ్ చేయుట ద్వారా కూడా పొందవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
కె.కృష్ణం రాజు
చైర్మన్ & పూర్తికాలపు డైరెక్టర్
(DIN: 00874650)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2026

VAMSHI RUBBER LIMITED

ISO 9001:2018 COMPANY

CIN: L25100TG1993PLC016634
Regd. Office: 'VAMSHI HOUSE', Plot No. 41, Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032, Telangana
E-Mail: info@vamshirubber.org, Website : www.vamshirubber.org

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నుండి సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన త్రైమాసికం 30.09.2025 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన సంవత్సరం 31.03.2026 ఆడిట్‌చేసినవి (Ind AS)
1.	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	2,407.13	2,325.62	8,465.05
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(27.95)	36.30	95.45
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(27.95)	36.30	95.45
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(27.95)	34.30	66.98
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(27.92)	38.54	59.50
6.	ఈక్విటీ వాటా మూలధనం	420.68	420.68	420.68
7.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	990.02	1,103.27	1,092.35
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెంల తరువాత) (రూ.10/-ల చొప్పున) (ఎ) బేసిక్ (రూ.లలో)	(0.66)	0.92	1.41
	(బి) డైల్యూటెడ్ (రూ.లలో)	(0.66)	0.92	1.41

గమనిక:
1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్లు www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vamshirubber.org పై అందుబాటులో ఉంటాయి.
2) 1 ఏప్రిల్, 2017 నుండి కంపెనీల చట్టం, 2013 (ఇండ్ ఎఎస్)లోని సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను కంపెనీ ఆమోదించినది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Vamshi Rubber Limited
సం/-
(ఎం.రమేష్ రెడ్డి)
చైర్మన్ & సిఎఫ్ఓ
DIN : 00025101

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2026



పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : టీఎన్జీవోస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎన్జీవోస్ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం హైదరాబాద్ లో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల పీఆర్సీ, సీపీఎస్ రద్దు -ఓపీఎస్ పునరుద్ధరణ తదితర సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. రెండు డీఏలను విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన డీఏలను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెచ్ఓడీల నుంచి సచివాలయానికి ఉద్యోగులను పంపించేందుకు 12.5 కోటాను అమలు చేయాలనీ, పెండింగ్ బిల్లులను యుద్ధ ప్రాతిపదికన క్లియర్ చేయాలని తదితర తీర్మానాలను ఆమోదించారు. ఏఐఎస్జీఈఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ నిరసన ప్రదర్శనకు పెద్ద సంఖ్యలో రాష్ట్రం నుంచి వెళ్లాలని నిర్ణయించారు. అంతకు ముందు భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, పాల్గొన్నారు.

Orchasp Limited

ORCHASP

CIN : L72200TG1994PLC017485
19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015, Telangana.
Email id: secretarial@orchasp.com website: www.orchasp.com

30.09.2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.09.2026	ఆడిట్‌చేయనివి 30.06.2026	ఆడిట్‌చేయనివి 30.09.2025	ముగిసిన అర్ధ-సంవత్సరం ఆడిట్‌చేయనివి 30.09.2026	ఆడిట్‌చేయనివి 30.09.2025	ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2026
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం (నికర)	335.47	271.79	756.31	607.25	1,534.02	2,519.47
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు)	30.74	28.14	30.50	58.88	103.18	105.79
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)	30.60	28.00	20.77	58.59	74.99	105.20
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	6,928.51	6,928.51	6,391.01	6,928.51	6,391.01	6,928.51
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు బేసిక్ ఈపిఎస్ (రూ.)- వార్షికం కానిది	0.01	0.01	0.01	0.02	0.02	0.03
	డైల్యూటెడ్ (రూ.)- వార్షికం కానిది	0.01	0.01	0.01	0.02	0.02	0.03

30.09.2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.09.2026	ఆడిట్‌చేయనివి 30.06.2026	ఆడిట్‌చేయనివి 30.09.2025	ముగిసిన అర్ధ-సంవత్సరం ఆడిట్‌చేయనివి 30.09.2026	ఆడిట్‌చేయనివి 30.09.2025	ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2026
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం (నికర)	335.47	271.79	756.31	607.25	1,534.02	2,519.47
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు)	30.74	28.14	30.50	58.88	103.18	105.79
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)	30.60	28.00	20.77	58.59	74.99	105.20
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-	-	-
5	ఈక్విటీ వాటా మూలధనం	6,928.51	6,928.51	6,391.01	6,928.51	6,391.01	6,928.51
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు బేసిక్ ఈపిఎస్ (రూ.)- వార్షికం కానిది	0.01	0.01	0.01	0.02	0.02	0.03
	డైల్యూటెడ్ (రూ.)- వార్షికం కానిది	0.01	0.01	0.01	0.02	0.02	0.03

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. 30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com మరియు www.nseindia.com పై అందుబాటులో ఉంటాయి. అవి కంపెనీ వెబ్‌సైట్: www.orchasp.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

For **Orchasp Limited**
సం/-
పి. చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01647212

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11 నవంబర్, 2026

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్‌గా తెలిసినది, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
CIN :L65110TN2014PLC097792, రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031. Tel : +91 44 4564 4000 I Fax: + 91 44 4564 4022

అనుబంధం IV (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది:11.03.2026 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు: **1) తంగళ్లపల్లి భవాని 2. తంగళ్లపల్లి కరుణాకర్** వారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **03.03.2026** నాటికి **రూ. 40,84,157.34/- (రూపాయల నలభై లక్షల ఎనభై నాలుగు వేల ఒక్క వంద యాభై ఏడు & ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **10 నవంబర్, 2026**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి **రూ. 40,84,157.34/- (రూపాయల నలభై లక్షల ఎనభై నాలుగు వేల ఒక్క వంద యాభై ఏడు & ముప్పై నాలుగు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

స్థిరాస్తులకు సంబంధించిన వివరణ:

రాంపల్లి గ్రామం, నగరం మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500062 పరిధిలోని సర్వే నెం.402 భాగం లోని (500 చ. గజాలకు గాను) 125 చదరపు గజాలు లేదా 104.5 చదరపు మీటర్లు విస్తీర్ణంలోని ప్లాట్ నెం.7డి లో మొత్తం భాగం. **దీని సరిహద్దులు: వివిఎల్‌టిపిఎన్ నెం.2122704488: తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.6, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, , దక్షిణం: ప్లాట్ నెం.7సి భాగం.**

తేది : 10-11-2026
ప్రదేశం: తెలంగాణ
రుణ ఖాతా నెం: 163187332

సం/- అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

లిడ్ క్యాప్, బీసీ స్టడీ సర్కిల్ భూముల కబ్జా

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారాన్ని అడ్డంపెట్టుకుని దళిత, బీసీల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భూమిని రక్షించాల్సిందిపోయి సీఎం రేవంత్‌రెడ్డి దోచుకుంటున్నారని అన్నారు. రూ.వేల కోట్ల విలువైన లిడ్ క్యాప్, బీసీ స్టడీ సర్కిల్ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గచ్చిబౌలి, ఖాజాగూడా సర్వే నెంబర్ 20/ 1లో రూ.1,000 కోట్ల భూముల అన్యాక్రాంతం వెనుక పెద్దల ప్రమేయం ఉందన్నారు. గచ్చిబౌలి ముల్కం చెరువు ఎదురుగా, దుర్గం చెరువు వెనుక వైపు ఉన్న లిడ్ క్యాప్ సంస్థకు చెందిన సుమారు ఆరు ఎకరాలపైచిలుకు భూమిని అపర్ణ, వంశీరామ్ బిల్డర్లకు కట్టబెట్టారని విమర్శించారు. 'ఏక్తా మాల్' పేరుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల కళా ఉత్పత్తులను ప్రదర్శించే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి, ముందుగా ఒక ఎకరం తీసుకుని, ఆ తర్వాత దాన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌గా మార్చడానికి మిగతా భూమిని కూడా ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, దళితులు, బీసీల చదువులు, ఆత్మగౌరవం కోసం కేటాయించిన భూములను ప్రయివేట్ వ్యక్తులకు దోచిపెట్టే ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కురువ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

VELJAN DENISON LIMITED

CIN: L29119TG1973PLC001670
Regd. Office: A18,19, APIE, Balanagar, Hyderabad-500037. **Phone:** +91-40-23775757 **Web:** www.veljan.in **E-mail:** info@veljan.in

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.06.2026	30.09.2025	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.09.2025	ముగిసిన సం॥నికి 31.03.2026 ఆడిట్‌చేసినవి
కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	4541.26	4459.71	3938.04	9000.91	8272.88	16718.29
కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	987.64	1050.66	905.76	2038.30	1900.60	3571.48
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	987.64	1050.66	905.76	2038.30	1900.60	3571.48
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	712.05	767.79	665.40	1479.84	1398.77	2583.70
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	10.80	-	-	10.80	-	(30.81)
ఈక్విటీ వాటా మూలధనం	450.00	450.00	450.00	450.00	450.00	450.00
గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా (రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి) రిజర్వులు	-	-	-	-	-	-
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.ల్లో) 1. బేసిక్ :	15.82	17.06	14.79	32.89	31.08	57.42
2. డైల్యూటెడ్ :	15.82	17.06	14.79	32.89	31.08	57.42

కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు: (రూ.లక్షలలో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.06.2026	30.09.2025	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2026	30.09.2026	ముగిసిన సంవత్సరం 31.03.2026 ఆడిట్‌చేసినవి
కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	4141.54	4013.60	3642.93	8155.14	7563.34	15105.40
పన్నుకు ముందు లాభం	934.09	1017.19	900.85	1951.28	1864.28	3450.87
పన్ను తరువాత లాభం	683.99	746.19	664.12	1430.18	1375.08	2496.49

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన 30 సెప్టెంబర్, 2026తో త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ &కన్సాలిడేటెడ్) యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.veljan.in నందు కూడా అందుబాటులో ఉన్నాయి.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
సం/-
యు.శ్రీకృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్ & సిఈఓ
DIN: 08880274

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2026

VIRINCHI LIMITED

CIN: L72200TG1990PLC011104
Registered Office: 8-2-672/5&6, 4th Floor, Ilyas Mohammed Khan Estate, Road#1, Banjara Hills, Hyderabad-34, Telangana, 040-43728111. Email: investors@virinchi.com, www.virinchi.com

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి విరించి లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం రూ.లక్షల్లో ఈక్విటీ షేర్ డాటాకు మినహా

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.06.2026 ఆడిట్‌చేయనివి	30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2026 ఆడిట్‌చేసినవి
1	కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం	7,435.38	7,019.26	6,182.53	14,454.64	14,159.27	28,613.26
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-871.16	-643.70	-1,157.76	-1,514.86	-870.66	-1,763.87
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1,460.38	-643.70	-1,157.76	-2,104.09	-870.66	-2,293.44
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-1,949.98	-209.60	-1366.64	-2,159.58	-1329.70	-2,738.70
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-1,088.06	48.32	-1359.78	-1,039.74	-1316.50	-2,611.68
6	ఈక్విటీ వాటా మూలధనం	11,270.74	11,270.74	10,264.69	11,270.74	10,264.69	10,879.69
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
	1. బేసిక్	-0.97	0.04	-1.32	-0.93	-1.28	-2.52
	2. డైల్యూటెడ్	-0.97	0.04	-1.32	-0.93	-1.28	-2.52

1) కంపెనీ యొక్క స్టాండ్అలోన్ ఫైనాన్సియల్ సమాచారం దిగువ విధంగా ఉన్నది. (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.06.2026 ఆడిట్‌చేయనివి	30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2026 ఆడిట్‌చేయనివి	30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2026 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	5,067.37	4,871.07	4,551.34	9,938.44	9,046.29	18,338.14
పన్నుకు ముందు లాభం	516.82	519.62	959.83	1,036.43	1,861.11	2,070.46
కాలవ్యవధి కొరకు లాభం	(58.59)	388.37	756.71	329.79	1,369.78	1,397.85

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికపు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.virinchi.com పై అందుబాటులో ఉంటాయి.

లేదా స్కాన్ చేయండి

For Virinchi Limited
సం/-
ఎం.వి. శ్రీనివాస రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 00816334

తేది: 10-11-2026
ప్రదేశం: హైదరాబాద్



ప్రభుత్వ నిర్ణయం విద్యావ్యవస్థకు నష్టం : టీఎస్పీటీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసిన తర్వాతే విద్యారంగంలో సంస్కరణలపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్పీటీఏ) కోరింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ షౌకత్ అలీ, ఆర్.రోహిత్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం ఏకపక్షంగా తీసుకుంటున్న విధానాలతో విద్యా వ్యవస్థకు నష్టం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు పనులతో ఉపాధ్యాయులపై భారం మోపడం వ్యవస్థీకృత నేరమని వారు పేర్కొన్నారు.